B.K. YADAV FOUNDATION
ONE PERSON CAN MAKE DIFFERENCE

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, జూలై 15, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఎంఎల్‌సి కవిత అమెరికా ప్రయాణానికి కోర్టు అనుమతి




## సరోజాదేవి కన్నుమూత

## బిందెలతో నీరు తెచ్చుకుని.. వరి నారు కాపాడుకునే పరిస్థితి కల్పిస్తావా?



::: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియామకం

# రేపు తెలుగు రాష్ట్రాల సిఎంల భేటీ

- జలవివాదాల పరిష్కారానికి కేంద్రం చొరవ
- కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్ నేతృత్వంలో సమావేశం
- ఇరు రాష్ట్రాల సిఎంలకు సమాచారం
- రేపు ఢిల్లీకి బయలుదేరనున్న సిఎం రేవంత్‌రెడ్డి
- కృష్ణా గోదావరి జలాల్లో రాష్ట్ర వాటా సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని సిఎం నిర్ణయం
- కృష్ణాపై రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలనికేంద్రాన్ని కోరనున్న రేవంత్
- నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సహాయంపై కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్న సిఎం
- కేంద్ర జలవనరుల మంత్రికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ





హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై కేంద్ర ప్రభుత్వం ఈనెల 16వ తేదీ న ఇరు రాష్ట్రాల సిఎంలతో సమావేశాన్ని ఏర్పాటుచేసింది. కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగే ఈ సమావేశానికి తె లంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబునాయుడులను ఆహ్వానిస్తూ సోమవారం జలశక్తి శాఖ సర్క్యుల్ జారీచేసింది. తెలు గు రాష్ట్రాల ముఖ్యమంత్రుల స మావేశం న్యూ ఢిల్లీ లో 16వ తేదీన మధ్యాహ్నం 2:30 గంటలకు జరుగనున్నది. ఇదిలా ఉండగా, కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ వాటాలను సాధించేందుకు కేం ద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సి ఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృ ష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ కు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, న్యా యపరంగా రావాల్సిన నీటి వా టాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై

(మిగతా 2వ పేజీలో)



## కవిత త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతుంది

::: తీన్మార్ మల్లన్న

# చర్చిద్దాం రండి!: సీఎం రేవంత్

## 70 ఏళ్ల నాటి ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో, కేసీఆర్ హయాంలోని ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో చర్చిద్దామా?

- నాగార్జునసాగర్ వెళదామా? సుందిళ్ల పోదామా?
- బీఆర్ఎస్ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- రూ.లక్ష కోట్లు మింగి తెలంగాణ ధనాన్ని దోచుకున్నారు
- పదేళ్లలో రేషన్‌కార్డులు ఇవ్వాలన్న ఆలోచనే చేయలేదు
- మేం రేషన్ కార్డులిస్తున్నాం.. సన్న బియ్యం కూడా ఇస్తున్నాం: సీఎం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపు
- తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం





నల్లగొండ: కేసీఆర్ రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలేశ్వరం అయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. '70 ఏళ్ల కిందట కాంగ్రెస్ పాలనలో కట్టిన మూసీ, నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్ఆర్ఎస్‌పీ, జూరాల ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో.. కేసీఆర్ పాలనలో కట్టిన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ఎలా ఉన్నాయో నాగార్జునసాగర్ కట్టపై చర్చిద్దామా?.. సుందిళ్ల వద్దకు పోదామా?.. చర్చకు సిద్ధమా?' అని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. రూ.లక్ష కోట్లు మింగి తెలంగాణ ధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. కూలిన కూలేశ్వరం వద్ద మిమ్మల్ని ఉరి తీసినా పాపం లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో సోమవారం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పలువురు పేదలకు స్వయంగా రేషన్‌కార్డులు అందజేశారు. అంతకు ముందు ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభలో ప్రసంగించారు.

### నాడు బెల్టు షాపులు తెరిచారు

'రేషన్‌కార్డు.. పేదల ఆత్మగౌరవం, గుర్తింపు, ఆహార భద్రత. అలాంటి రేషన్ కార్డులను తమ పదేళ్ల పాలనలో పేదలకు ఇవ్వాలన్న ఆలోచనే బీఆర్ఎస్‌కు లేదు. అప్పుడు రేషన్ షాపులు తెరవలేదు. బెల్ట్ షాపులను మాత్రమే తెరిచింది. ఇప్పుడు మా ప్రభుత్వంలో పేదలకు 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం. 3.10 కోట్ల మంది పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నాం. ఈ రోజు రేషన్ షాపుల వద్ద జనాలు నిలబడి సన్న బియ్యం తెచ్చుకుంటున్నారు. పేదలకు సన్న బియ్యం ఇస్తుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు. దీనితో పాటు రైతు రుణమాఫీ, భరోసా, సన్న ధాన్యానికి బోనస్ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతు భరోసా ఇచ్చాం. పండించిన ప్రతి గింజను కొని బోనస్ ఇచ్చాం. దాంతో ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచాం. రైతును రాజును చేసింది ఇందిరమ్మ రాజ్యమే. సోనియాగాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులు పండుగ చేసుకుంటున్నారు. గత పదేళ్లలో కొత్త కోడలు వస్తే కార్డులో పేరు నమోదు చేయని పరిస్థితి. ఇప్పుడు 26 లక్షల మంది పేర్లను చేర్చాం..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### మహిళలు అంబానీతో పోటీపడేలా చేస్తున్నాం..

'మహిళల స్వయం సమృద్ధికి కృషి చేస్తున్నాం. రూ.21 వేల కోట్లు వడ్డీలేని రుణాలు అందించాం. మహిళా సంఘాలు వ్యాపారంలో అంబానీతో పోటీపడేలా చేస్తున్నాం. వెయ్యి బస్సులు కొని మహిళా సంఘాలు ఆర్టీసీకే అద్దెకు ఇచ్చేలా రుణాలు అందిస్తున్నాం. నాడు పెట్రోలు బంకులు రిలయన్స్ అంబానీలే పెట్టేవారు. వారితో పోటీ పడేలా

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ కొత్త సీజేగా జస్టిస్ ఏకే సింగ్

- త్రిపుర హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టుకు బదిలీ
- ఏసీజే జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ వినోద్ కుమార్ బదిలీకి కూడా కేంద్రం ఆమోదం
- పలు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త సీజేలు
- సుప్రీం కొలీజియం సిఫార్సులను ఆమోదిస్తూ న్యాయశాఖ ప్రకటన

హైదరాబాద్: దేశంలోని పలు హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు. ఇందులోభాగంగా తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. ఎన్న డూ లేనివిధంగా తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి తోనే 6 నెలలుగా తెలంగాణ హైకోర్టు కొనసాగింది. గత సీజే జస్టిస్ అలోక్ అరాధే జనవరిలో బదిలీపై బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా వెళ్లిన విషయం తెలిసిందే. నాటి నుంచి సీజే పోస్టు ఖాళీగానే ఉంది. ఎట్టకేలకు పూర్తిస్థాయి సీజేను నియమించడంపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జస్టిస్ ఏకే సింగ్.. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

(మిగతా 2వ పేజీలో)

### తెలంగాణ కొత్త సీజేగా

# జస్టిస్ ఏకే సింగ్

విధులు నిర్వహిస్తున్నారు. అలాగే, జార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్.రామచంద్ర రావుని త్రిపుర హైకోర్టు సీజేగా బదిలీ చేశారు. దేశంలో ఐదుగురు న్యాయమూర్తులు సీజేలుగా నియమితులవగా, నలుగురు సీజేలను ఇతర హైకోర్టులకు బదిలీ చేశారు. ఈ మేరకు మే 26న సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ ఏడో సీజేగా..: జస్టిస్ ఏకే సింగ్ 1965, జూలై 7న జన్మించారు. బీఏ ఆనర్స్ తర్వాత ఢిల్లీ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్బీ పూర్తి చేశారు. 1990లో పట్నా హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2000 వరకు అక్కడ న్యాయవాదిగా పనిచేసి.. 2001లో జార?ండ్ హైకోర్టుకు మారారు. 2012, జనవరి 24న జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2014, జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2022, డిసెంబర్ నుంచి 2023, ఫిబ్రవరి వరకు జార?ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహించారు. 2023, ఏప్రిల్ 17న ప్రధాన న్యాయమూర్తి పదోన్నతితో త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ వారంలో తెలంగాణ హైకోర్టు 7వ సీజేగా బాధ్యతలు చేపట్టనున్నారు.

**కోల్‌కతాకు జస్టిస్ సుజోయ్‌పాల్**

తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న జస్టిస్ సుజోయ్‌పాల్‌ను కోల్‌కతాకు, జస్టిస్ తడకమళ్ల వినోద్‌కుమార్‌ను మద్రాస్‌కు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుకు కూడా కేంద్రం ఆమోదముద్ర వేస్తూ గెజిట్ జారీ చేసింది. ప్రస్తుతం హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులున్నారు. ఇద్దరి బదిలీ, ఒకరి రాకతో ఈ సంఖ్య 25కు చేరనుంది. మొత్తం 42 మందికిగాను ఇంకా 17 ఖాళీలుంటాయి. సుప్రీంకోర్టు సిఫార్సు చేసిన మరో ముగ్గురు న్యాయమూర్తులు జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ కన్నెగంటి లలిత, జస్టిస్ సుమలత బదిలీపై ఇక్కడికి రావాల్సి ఉంది. అలాగే న్యాయవాదుల కోటా నుంచి న్యాయమూర్తులుగా సిఫార్సు చేసిన గౌస్ మీరా మొహియుద్దీన్, సుద్దాల చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గాడి ప్రవీణ్‌కుమార్ నియామకాలకు కూడా కేంద్రం ఆమోదం తెలపాల్సి ఉంది.

# సరోజాదేవి కన్నుమూత

బెంగళూరు : అలనాటి అందాలతార బి.సరోజా దేవి (87)కన్నుమూ శా రు. ఆరోగ్య సమస్యల తో బాధపడుతున్న ఆమె బెంగుళూరులోని మ ణిపాల్ హాస్పిటల్‌లో చి కిత్స పొందుతూ మృతి చెందారు. సరోజా దేవి తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో 200కు పైగా సినిమాల్లో ఎన్నో గొప్ప పాత్రల్లో నటించి ప్రేక్షకులను అలరించా రు. 1938 సంవత్సరం జనవరి 7న బెంగళూరు లో బి.సరోజాదేవి జన్మించారు. తండ్రి బైరప్ప మైసూర్‌లో పోలీస్ ఆఫీసర్‌గా పని చేసేవారు. తల్లి గృహిణి. తండ్రి ప్రోద్బలంతో డాన్స్ నేరుకున్న ఆ మె ఆతర్వాత సినిమాలపై ఆసక్తి చూపారు. ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన ఆమె కన్నడ సినిమా 'మహాకవి కాళిదాసు'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి మొదటి సినిమాతోనే మంచి హిట్ అందుకు న్నారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్‌ల వంటి దిగ్గజ నటులతో పలు సూపర్ హిట్ సినిమాల్లో న టించిన బి.సరోజాదేవి 'అభినయ సరస్వతి' బిరు దును అందుకున్నారు. తెలుగులో మహాకవి కాళి దాసు, భూకైలాస్, పెళ్లి కానుక, పెళ్లి సందడి, ఇంటికి దీపం ఇల్లాలే, జగదేకవీరుని కథ, శ్రీ సీతారామ కల్యాణం, దాగుడు మూతలు, ఆత్మబలం, అమరశిల్పి జక్కన, శకుంతల, ఉమా చండీ గౌరీశంకరుల కథ, శ్రీ రామాంజనేయ యుద్ధం, సీతారామ వనవాసం, దానవీర శూరకర్ణ వంటి ఎన్నో హిట్ చిత్రాల్లో నటించారు. 1955 నుంచి 1984 మధ్య కాలంలో 29 ఏళ్ల పాటు వరుసగా 160కి పైగా సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన ఏకైక నటిగా సరోజా దేవి చరిత్ర సృష్టించారు. సినీ రంగానికి చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం బి.సరోజా దేవిని 1969లో పద్మశ్రీతో, 1992లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

## గోవా గవర్నర్‌గా
## అశోక్ గజపతిరాజు నియామకం

న్యూఢిల్లీ: కొత్తగా ముగ్గురు గవర్నర్లను నియమిస్తు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజ పతిరాజు గోవా రాష్ట్రానికి గవర్నర్‌గా నియమితులయ్యారు. హర్యానా గవర్నర్‌గా ఆషిం కుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను నియమించారు. ఇక హ ర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీ కాలం ముగిసింది. టిడిపి ఆవిర్భావం నుంచి అశోక్ గజపతిరాజు పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఆయన ఆరు సార్లు ఎమ్మె ల్యేగా, ఒకసారి ఎంపిగా ఎన్నికయ్యారు. అసెంబ్లీ వ్యవహారాలతో పాటుగా ఆర్థిక, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖలను పర్యవేక్షించారు. 2014లో విజయనగరం ఎంపిగా గెలిచిన ఆయన అప్పటి మోదీ ప్రభుత్వం లో విమానయాన శాఖ మంత్రిగా కేబినెట్ హొదాలో నిర్వహించారు. గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియామకంపై టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రేపు తెలుగు రాష్ట్రాల సిఎంల భేటీ

మరింత ఒత్తిడి పెంచాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. మధ్యాహ్నం ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లి బుధ, గురురవారాలు(జులై 16, 17 తేదీలు) అక్కడే ఉంటారని సమాచారం. బిసి రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలవడంతో పాటు పార్టీ అధిష్ఠానంతో భేటీకానున్నట్టు తెలిసింది. ఈనెల 15న సాయంత్రం ఢిల్లీలో జరిగే మాజీ ప్రధాని పి.వి నరసింహారావు సంస్మరణ సభలో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో.. ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వేదికను పంచుకునే అవకాశం ఉంది.

## కవిత త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతుంది

బోడుప్పల్: ప్రభుత్వ పెద్దలపై తీన్మార్ మల్లన్న విమర్శలు చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న తనపై కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేస్తే అండగా నిలవాల్సింది పోయి కవితకు మద్దతు తెలిపి తననే విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. పీర్జాదిగూడలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తనపై తెలంగాణ జాగృతి జరిపిన దాడిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా స్వాగతించలేదని.. కానీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి మరీ కవితకు అండగా నిలిచారని.. ఇంతకన్నా దరిద్రం ఇంకేం ఉంటుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి కల్వకుంట్ల కవితకు అనధికారిక ఒప్పందం నడుస్తుందని మల్లన్న ఆరోపించారు. ఇటీవల ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగినప్పుడే కవిత సైతం మంత్రిగా ప్రమాణం చేసే అవకాశం ఉండేదని.. ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని జోస్యం చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఆర్డినెన్స్ రాకంటే ముందే కవిత సంబరాలు చేయడం కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆమెకు అండగా నిలవడం చూస్తుంటే కవిత కాంగ్రెస్ ములాకత్ కావడం అని స్పష్టమవుతుందన్నారు. మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి ఎమ్మెల్సీ కవిత ఆదేశాల మేరకు పనిచేస్తున్నాడని, తనపై దాడి జరిగితే తనపైనే కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. సిఐ గోవింద్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిసిపికి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయంపై బిసి కమిషన్ సైతం స్పందించిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# చర్చిద్దాం రండి!: సీఎం రేవంత్

మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి పెట్రోలు బంకులు ఏర్పాటు చేయిస్తున్నాం. మహిళ సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయించి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకుంటున్నాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయ్యేలోపు లక్ష ఉద్యోగాలను కల్పిస్తాం. ఇప్పటికే 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. ఎస్సీ ఉప కులాల వర్గీకరణ అమలు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచాం. జనగణనలో కులగణన చేసేలా కాంగ్రెస్ మోదీ మెడలు వంచాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తాం. బీసీలు రాజ్యాధికారం పొందేలా చేస్తాం..' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**ప్రభుత్వం ఏం చేసిందో మహిళలు ఆలోచించాలి**

'త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు రాబోతున్నాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. ఆ ఎన్నికల్లో జిల్లాలో ఒక్క గంజాయి మొక్క మొలవకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదే. మహిళలు ఇంటికి పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ఆలోచించండి. మీకు వడ్డీజిలేని రుణాలు, ఉచిత బస్, సబ్సిడీ గ్యాస్ ఇచ్చాం. ఇవన్నీ ఇంట్లో మీ ఇంటాయనతో చర్చించి కాంగ్రెస్‌కు సహకరించండి. 2034 వరకు మేమే అధికారంలో ఉంటాం. రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం..' అని సీఎం అన్నారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు: మంత్రి ఉత్తమ్**

దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామని, ఇప్పుడు కొత్త రేషన్‌కార్డుల పంపిణీని చేపట్టామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో రేషన్ కార్డుల ద్వారా దొడ్డు బియ్యం వస్తే అందులో 90 శాతం వృధా అయ్యేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చి సన్న బియ్యం అందజేస్తోందని చెప్పారు. ప్రస్తుతం 3.10 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పాత రేషన్ కార్డులలో కూడా కొత్తగా కుటుంబ సభ్యులను చేర్చుకునే అవకాశం ఉందన్నారు. దేవాదుల ప్రాజెక్టు%-%6 ప్యాకేజీ ద్వారా పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్‌తో పాటు తుంగతుర్తి నియోజకవర్గానికి కూడా



గోదావరి జలాలు అందుతాయని చెప్పారు. 20 వేల ఎకరాలు అదనంగా సాగవుతాయన్నారు. బునాదిగాని కాల్వను రీడిజైన్ చేయడానికి రూ. 200 కోట్లు మంజూరు చేశామని తెలిపారు.

**కాంగ్రెస్ పేదల ప్రభుత్వం: మహేశ్‌కుమార్‌గౌడ్**

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజా పాలనలో అమలు చేస్తున్నామని, 5 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్న ఈరోజు శుభ దినమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఇది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమం అని అన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని మహేశ్‌గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బాలునాయక్, లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, రామచందర్‌నాయక్, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, అద్దంకి దయాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిందెలతో నీరు తెచ్చుకుని.. వరి నారు కాపాడుకునే పరిస్థితి కల్పిస్తావా?

## ::: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్ : మంచినీళ్ల కోసం ఆడబిడ్డలు బిందెలు పట్టుకుని అడుగు బయటపెట్టొద్దని కెసిఆర్ సంకల్పిస్తే.. చివరికి మహిళలు బిందెలతో నీరు తెచ్చుకుని.. వరి నారు కాపాడుకునే పరిస్థితి కల్పిస్తావా..? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో బిందె సేద్యమా%శా%ఎంతటి దుస్థితి తీసుకొచ్చావని సిఎంను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఇప్పటికే తాగునీటి కోసం తండ్లాడుతున్న అక్కాచెల్లెళ్లకు ఈ కొత్త కష్టాలేంటి..? అని అడిగారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లిలోని రంగధాముని పల్లిలో ట్రాన్స్ ఫార్మర్ చెడిపోయి 15 రోజులైనా మరమ్మత్తు చేయించే తీరిక లేదా..? అని నిలదీశారు. ఏడాదిన్నరగా మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు మరమ్మత్తు చేయడం చేతకావడం లేదు అని, చివరికి ట్రాన్స్ ఫార్మర్లు కూడా రిపేర్ చేయించే సత్తా లేదా..? అని ప్రశ్నించారు. సాగునీటి వసతి కల్పించకుండా ఇప్పటికే చేతులెత్తేశారని, కనీసం కరెంట్ మోటర్లతో పంట కాపాడుకుందామంటే కూడా ఇన్ని కష్టాలా..? అని అడిగారు. బిఆర్ఎస్ హయాంలో పెరిగిన భూగర్భజలాలను వాడుకునే అవకాశం లేకుండా చేయడం దుర్మార్గం కాక మరేంటి..కళ్లముందే వరినారు ఎండిపోతుంటే తట్టుకోలేక.. బిందెలతో ఆడబిడ్డలు పడుతున్న అగచాట్లు ఈ ముఖ్యమంత్రికి కనిపించడం లేదా..? అని నిలదీశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం దేవుడెరుగు.. తాగునీటితోపాటు సాగునీటికి కూడా బిందెలు మోస్తున్న ఈ ఆడబిడ్డల బాధలు తీర్చే సోయి ఈ సిఎంకు ఎప్పుడొస్తుందో అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

**కాంగ్రెస్ కుట్రలు చేధిస్తాం.. రైతన్నల కోసం పోరాడుతాం**

కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నదని, కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు పారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నదని పేర్కొన్నారు. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నారని విమర్శించారు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బిఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారని ఆరోపించారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నదని అన్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారన్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టుకు చేరాయని, కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## ఎంఎల్‌సి కవిత అమెరికా ప్రయాణానికి కోర్టు అనుమతి

బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అమెరికా ప్రయాణానికి ఢిల్లీ కోర్టు అనుమతినిచ్చింది. ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 2వరకు కవిత అమెరికాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో తన పాస్‌పోర్టు విడుదల చేయడంతో పాటు విదేశీ ప్రయాణానికి అనుమతినివ్వాలని కోరుతూ ఆమె రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి వినయ్ సింగ్ 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికి జీవించే హక్కు ఎంతో ముఖ్యం. అదే సమయంలో అవసరాల రీత్యా విదేశీ ప్రయాణాలు కూడా అందులో భాగం. ఈ హక్కును అనుభవించడానికి పిటిషన్‌దారును ఎందుకు దూరం చేయాలి. అన్ని రకాలుగా బేరీజు వేసుకున్న తర్వాత, అందులో పిటిషన్‌దారు ఇప్పటికే బెయిల్‌పై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నాం' అని వ్యాఖ్యానించారు. అంతకుముందు సిబిఐ, ఇడి తరపు న్యాయవాదులు కవితకు విదేశీ ప్రయాణానికి అనుమతించరాదని వాదించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిందితురాలిగా ఉన్న వ్యక్తి విదేశాలకు వెళ్లడం న్యాయ సమ్మతం కాదని వాదించారు. అయితే ఈ వాదనలను న్యాయమూర్తి తోసిపుచ్చారు. కోర్టు కల్పించిన వెసులుబాటును దుర్వినియోగం చేయవద్దని కవితకు కోర్టు సూచించింది. ఢిల్లీ మద్యం పాలసీ అవకతవకల కేసులో కవిత నిందితురాలిగా ఉన్న విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో గత ఏడాది ఆగస్టు 27న ఆమె జైలు నుంచి బయటికి వచ్చారు.

## రహస్య రికార్డింగులు సాక్ష్యాలే

### విడాకులకు అవి ప్రాతిపదికలే.. వైవాహిక వివాదాలపై సుప్రీం స్పష్టీకరణ

న్యూఢిల్లీ: జీవిత భాగస్వాములతో సంభాషణను రహస్యంగా రికార్డు చేయడం విడాకులతో పాటు అన్నిరకాల వైవాహిక వివాదాల్లోనూ సాక్ష్యాలుగా చెల్లుబాటు అవుతాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ ధర్మాసనం సోమవారం ఈ మేరకు కీలక తీర్పు వెలువరించింది. సదరు సంభాషణలకు సాక్ష్యాల చట్టంలోని 122వ సెక్షన్ కింద రక్షణ ఉంటుందని, కనుక వాటిని న్యాయ వివాదాల్లో ఉపయోగించడాన్ని అనుమతించలేమని పంజాబ్, హరియాణా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. వాటిని సాక్ష్యాలుగా అనుమతిస్తే వైవాహిక బంధాన్ని, కుటుంబంలో సామరస్యాన్ని దెబ్బతీస్తాయని, భాగస్వామిపై గూఢచర్యానికి దారి తీస్తాయని హైకోర్టు వెలువరించిన అభిప్రాయాలతో ధర్మాసనం విభేదించింది. "ఇలాంటివి చెల్లుబాటయ్యే వాదనలు కావన్నది మా అభిప్రాయం. భార్యాభర్తలు పరస్పరం తరచూ ఇలా సంభాషణను గుట్టుగా రికార్డు చేయడం వంటి పనులకు పాల్పడుతున్నారంటేనే ఆ బంధం బీటలు వారిందని, వారి మధ్య విశ్వాసం సన్నగిల్లిందని అర్థం. కనుక అలాంటి పరిస్థితుల్లో గోప్యంగా రికార్డు చేసిన భాగస్వామి తాలూకు సంభాషణను సాక్ష్యంగా అంగీకరించడం అసమంజమేమీ కాదు. ఎందుకంటే అది వైవాహిక సమస్యల తాలూకు ఫలితమే తప్ప వాటికి కారణం కాదు" అని జస్టిస్ నాగరత్న స్పష్టం చేశారు. "122వ సెక్షన్ పేర్కొంటున్న గోప్యత హక్కు భార్యాభర్తల సంభాషణలకు కూడా వర్తిస్తుందన్నది నిజమే. కానీ అది సంపూర్ణమైనది కాదు. ఈ అంశాన్ని ఆ సెక్షన్‌కు ఇచ్చిన మినహాయింపులతో కలిపి చూడాల్సి ఉంటుంది" అని ధర్మాసనం పేర్కొంది. "ఇలాంటి విషయాల్లో గోప్యత హక్కు కంటే కూడా సక్రమ విచారణ హక్కుదే పై చేయి అవుతుంది. వైవాహిక బంధం విచ్ఛిన్నమయ్యే స్థితికి చేరినప్పుడు భాగస్వాములకు తమ వాదనను రుజువు చేసే సాక్ష్యాలు సమర్పించే హక్కును గోప్యత తదితరాలను ప్రాతిపదికగా చూపి కాలరాయలేం" అని స్పష్టం చేసింది. 2017 నాటి ఓ విడాకుల కేసులో భార్యకు తెలియకుండా భర్త జరిపిన ఆమె సంభాషణల రికార్డులను సాక్ష్యంగా అనుమతిస్తూ పంజాబ్‌లోని భటిండా ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును పునరుద్ధరించింది.

## జిలేబీ, సమోసాలపై ఆరోగ్య హెచ్చరికలు!

న్యూఢిల్లీ: సిగరెట్ ప్యాకెట్‌పై 'ఆరోగ్యానికి హానికరం' అంటూ విధిగా కనిపించే హెచ్చరిక ఇకపై అన్నిరకాల చిరుతిళ్లపైనా దర్శనమివ్వనుంది. జిలేబీ, సమోసా, పకోడీ, వడా పావ్ మొదలుకుని చాయ్ బిస్కట్ దాకా దాదాపుగా అన్నిరకాల చిరుతిళ్ల ప్యాకెట్లపైనా వాటిలోని నూనెలు, చక్కెర, కొవ్వు తదితరాల శాతాన్ని ప్రముఖంగా ముద్రించనున్నారు. జీవనశైలికి సంబంధించిన పలు రకాల వ్యాధులకు హెచ్చు మోతాదులో నూనెలు, చక్కెర తదితరాలే కారణంగా మారుతున్న నేపథ్యంలో అనారోగ్యకర ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహనను పెంచడమే ఈ చర్య ఉద్దేశమని కేంద్రం వెల్లడించింది. దేశంలోనే తొలిసారిగా దీన్ని నాగపూర్ ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో ప్రయోగాత్మకంగా మొదలు పెట్టనున్నారు. ఇందులో భాగంగా క్యాంపస్‌లోని కేఫ్టేరియాలు, ఫుడ్ కౌంటర్లు తదితర పక్కనే అందురూ తేలిగ్గా చదవడానికి వీలయ్యేలా పెద్ద అక్షరాలతో కూడిన భారీ పోస్టర్లు, హెచ్చరిక బోర్డులు పెడతారు. వాటిని తరచూ తింటే తలెత్తే ఆరోగ్య సమస్యలను వివరంగా ఏకరువు పెడతారు. అనంతరం దీన్ని కొద్ది నెలల్లో దేశమంతటికీ విస్తరిస్తారు. చిరుతిళ్లలో ఇమిడి ఉండే ఆరోగ్యసమస్యల గురించి అధికారిక లెటర్‌హెడ్లు, కవర్లు, నోట్‌ప్యాడ్లు, ఇతర ప్రచురణల్లో ఆరోగ్య సందేశాలను విధిగా ప్రచురించాల్సిందిగా అన్ని ప్రభుత్వ శాఖలు, విభాగాలకు కేంద్ర ఆరోగ్య శాఖ సూచించింది. ఆ శాఖ కార్యదర్శి పుణ్యసలిల శ్రీవాత్సవ జూన్ 21న ఈ మేరకు వాటికి లేఖలు రాశారు. సమోసా, వడా పావ్ తదిత సంప్రదాయ చిరుతిళ్లతో పాటు పిజ్జాలు, బర్గర్లు, డోనట్లను వంటి విదేశీ స్నాక్స్‌ను ఈ జాబితాలో చేర్చాలని సబార్డినేట్ లెజిస్లేషన్‌పై పార్లమెంటరీ కమిటీ చైర్మన్, శివసేన ఎంపీ మిలింద్ దేవ్‌రా సూచించారు. అయితే ఈ చర్య సమోసా, జిలేబీ, పకోడీ వంటి పాపులర్ చిరుతిళ్లపై నిషేధం కాదని కేంద్రం స్పష్టం చేసింది. "కేవలం వాటని తినడం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం, తద్వారా జీవన శైలి వ్యాధుల ముప్పును కనీస స్థాయికి తగ్గించడమే మా లక్ష్యం" అని వివరించింది. పెను సమస్యగా... భారత్‌లో ఆరోగ్య సంక్షోభం నానాటికీ పెరుగుతూ వస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. స్థూలకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, హృద్రోగాల బారిన పడుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ఇందుకు ప్రధాన కారణాల్లో అతిగా వేయించిన, చక్కెర తదితరాల శాతం ఎక్కువగా ఉండే స్నాక్స్ వాడకం ఒకటని గుర్తించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2025 కల్లా భారత్‌లో ఏకంగా 44 కోట్ల మంది స్థూలకాయులుగా మారడం ఖాయమని ప్రఖ్యాత లాన్సెట్ జర్నల్ ఇటీవల ప్రచురించిన అంతర్జాతీయ అధ్యయనం హెచ్చరించింది. "దేశవ్యాప్తంగా పిల్లలతో పాటు పెద్దల్లో కూడా స్థూలకాయ సమస్య నానాటికీ పెరిగిపోతోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఐదుగురిలో ఒకరి కంటే ఎక్కువగా అధిక బరువుతో బాధ పడుతున్నట్టు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఎత్తిచూపింది.

# టియు డబ్ల్యూజె (ఐ జె యు) ఎన్నికల్లో విజయం సాధించిన, జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి.



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జూలై 14 : జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్య వర్గం కృషి చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకులు పిలుపు నిచ్చారు. ఈనెల 9న నిర్వహించిన టి యు డబ్ల్యు జే, ఐ జేయు జిల్లా శాఖ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల చారి, రాష్ట్ర మీడియా సెల్ సభ్యులు టీవీ సూర్యం, దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు ఆదిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా నూతన కార్యవర్గ సభ్యులు పని చేయాలని సూచించారు. జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సమావేశాలను క్రమం తప్పకుండా ప్రతి నెల ఏదో ఒక మండల కేంద్రంలో నిర్వహిస్తూ స్థానిక జర్నలిస్టుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల వరకే విభేదాలు ఉంటాయని, ఎన్నికల అనంతరం అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జర్నలిస్టులకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ ఆలీ, అల్లె రాము, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహ కార్యదర్శులు చంద్రశేఖర్, చింతల నరేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా సాగర్ ఆయకట్టుకు సాగు నీరు విడుదలకు మంత్రి ఉత్తమ్ మొండి చేయి



మిర్యాలగూడ , జూలై 14:- (వార్త మిర్రర్) నాగార్జునసాగర్ ఎడమ కాల్వ సాగు నీటిని ఖమ్మం జిల్లా మంత్రులు విడుదల చేయగా నల్లగొండ జిల్లాలో సాగుకు నీరు ఇవ్వడంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు ఆరోపించారు. సోమవారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా, కృష్ణా జిల్లా నూజివీడు వరకు సాగు కోసం నీటివిడుదల చేయగా, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పాలేరు రిజర్వాయర్ నుండి సాగుకు నీరు విడుదల చేశారనీ, నల్లగొండ జిల్లా మంత్రులు మాత్రం ప్రేక్షకులుగా మారారని, చలనం లేదని ఆయన ఆరోపించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం 555 అడుగులుండగా జిల్లాలో కూడ సాగుకు నీరు విడుదల చేయాలని, ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ సాగు ప్రారంభం కాగా నల్లగొండ జిల్లాలో ప్రారంభం కాకపోవడం విడ్డూరమన్నారు. వేసిన నారు మడులు ఎండిపోతున్న ఇప్పటివరకు జిల్లాలో నీరు విడుదల చేయలేదని ఆరోపించారు. వెంటనే జిల్లా ఆయకట్టుకు నీరు విడుదల చేయాలని కోరారు. బిసి రిజర్వేషన్ కు బిఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని, అయితే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే పనికి రాదంటున్న సమయంలో కేంద్రాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. వైటిపిఎస్ లో భూములు కోల్పోయిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కోరేందుకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసేందుకు టైం అడిగిన ఇవ్వలేదన్నారు. 19 నెలలు గడిచిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు.రెండు లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చి ఏం చేయ లేదని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్ ఆరోపించారు. ఇప్పటికే రేషన్ కార్డులు సరిపోను ఉన్నాయని, గతంలో ఉన్నవారందరికీ ఇస్తు వచ్చామని ఆయన తెలిపారు. ఇప్పుడు రేషన్ కార్డులు అవసరం లేకున్న పంపిణీ అంటూ హంగామా చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో విషయ పరిజ్ఞానం లేని సిఎం, మంత్రులున్నారని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి విమర్శించారు. నది జలాలు దోపిడీకి గురవుతున్న కెఆర్ఎంబినీ నిలదీయడంలో పాలకులు విఫలమైనారని ఆరోపించారు. యూరియా కొరత ఉన్నదని సక్రమ సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎ.నాగార్జునాచారీ, డి.నారాయణరెడ్డి, డి.చిట్టిబాబు, ఎండి. యూసుఫ్, మొహసిన్ అలీ, ఎం. కరుణాకర్ రెడ్డి, బాలాజీనాయక్, పెండ్యాల పద్మ, కె.రమాదేవి, మహేశ్ గౌడ్, ఎండి.ఇలియాస్, ఫయాజ్, తిరందాసు విష్ణు, మలోతు రవీందర్ నాయక్, హాతిరామ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సంస్థాన్ నారాయణపూర్,జులై14:( వార్త మిర్రర్ ) : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు తో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన దోర్నాల సాయి భరత్ కుమార్ కు రు: 60,000కర్నాటి నరేష్ రు:33,000 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు రోగాల బారిన పడిన వారిని ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ సామాజిక కార్యక్రమాలను తెలంగాణ సమాజానికి అందివ్వడం జరుగుతుందని కాంగ్రెస్ శ్రేణులు ప్రజల వద్దకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కడి చంద్రారెడ్డి,అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డిసిసి కార్యదర్శులు ఏపూరి సతీష్,నోముల మాధవరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్,బల్గూరి శివ,బొమ్మరబోయిన రవి కుమార్,క్రైమ్ రిపోర్టర్ ఉప్పల వెంకటేశం,ఐఎన్టియుసి నాయకుడు వనమోని వెంకటేశం,అంతటి స్వామి గౌడ్,ఎర్రోళ్ల ముత్తయ్య,గుండమల మల్లేష్,చెక్క నాగభూషణం, ఏపూరి శివయ్య,బద్దం గిరి గౌడ్, వేముగాలయ్య,వడ్డేపల్లి శివప్రసాద్, తదితరులు, పాల్గొన్నారు.



# నూతన పాఠశాలలో ప్రవేశాలకై సర్వే.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జూలై 14. కోరుట్ల పట్టణంలో ని మాదాపూర్ కాలనిలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక పాఠశాల లో ప్రవేశాలకై ఈ రోజు విద్యాశాఖ సిబ్బంది మరియు స్థానిక కౌన్సిలర్,మునిసిపల్ రిసోర్స్ పర్సన్, అంగన్ వాడి టీచర్,పరేన్స్ కమిటీ సభ్యులు మాదాపూర్ కాలనీ నందు సర్వే నిర్వహించారు.ఈ సర్వే లో 30 మంది విద్యార్థులను గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మినారాయణ, RP ఇర్ఫాన బేగం,అంగన్ వాడి టీచర్ అనసూయ,పేరెంట్స్ కమిటీ సభ్యులు షేక్ అజర్, రిహన బేగం,సి.ఆర్.పి లు టి.సత్యనారాయణ రావు,దేవేందర్, పి.గంగాధర్,మాన్విత,జ్యోతి లు పాల్గొన్నారు.



## సంస్థాన్ లో గ్లోబల్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు

సంస్థాన్ నారాయణపూర్ జూలై 14 :( వార్త మిర్రర్ ) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ మరియు హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆధ్వర్యంలో గ్లోబల్ కంటి ఆసుపత్రి చౌటుప్పల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు సిలివేరు సైదులు మాట్లాడుతూ మన శరీరంలో అతి ముఖ్యమైన జ్ఞానేంద్రియాలలో ఒకటైన కళ్ళను ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఆరోగ్యంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు కళ్ళని పరీక్షించుకోవాలని ఎటువంటి చిన్న సమస్య వచ్చినా దానికి సంబంధించినటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, కళ్ళ జోళ్లను వాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సీలివేరు సైదులు రవి పత్రికా విలేకరులు గంగపురం సాయి, సింగం కృష్ణ, లింగస్వామి, వెంకటేష్ ,కంటి ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

## మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం,జులై14:( వార్త మిర్రర్)స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ధన్యవాదాలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని పొందారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ విజయాన్ని సాధిస్తుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని అత్యంత విజయవంతంగా అమలవుతున్నాయని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 14

పీఆర్ టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రాయికల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కస్తూరి బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులకు ఆప్షనల్ సెలవులు మంజూరు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని, డీఎస్సీ 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు వేతనాలు వెంటనే మంజూరు చేయాలని, బదిలీలు,ప్రమోషన్లు, చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనాన్ని వెంటనే మంజూరు చేయాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మకంటి రవికుమార్, పొన్నం రమేష్, గాజంగి రాజేశం, మాడిశెట్టి వినోద్,రాజ్ మహమ్మద్, జిల్లా బాధ్యులు గుర్రం శ్రీనివాస్, దొంతి సతీష్ మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, మండల కార్యదర్శి ఉషకోల రాము తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న గడ్డిన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

ఎల్బీనగర్ 14 జులై:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒక ప్రయివేటు కార్యక్రమం నిమిత్తం సోమవారం మధ్యాహ్నం రామోజీ ఫిల్మ్ సిటీ కి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలసి పుష్పగుచ్ఛం అందజేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు.



# పోటీ ఉన్నప్పుడే లక్ష్యాన్ని సాధించగలం

మిర్యాలగూడ జూలై 14:-( వార్త మిర్రర్) విద్యార్థులు జ్ఞాన సముపార్జనలో ఒకరితో ఒకరు పోటీపడినప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని కెఎన్ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి బీమార్జున రెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు జరిగిన అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ కళాశాలకు పిఎంఉష నిధుల ద్వారా అన్ని సదుపాయాలతో కూడిన నూతన భవనం, ఆధునిక పరికరాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ సమకూరాయని, విద్యార్థులు కళాశాలలోని వనరులను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. స్వీయ క్రమశిక్షణ ద్వారానే ఇదంతా సాధ్యమని, ప్రతిఒక్క విద్యార్థి బాధ్యతను తెలుసుకొని నడుచుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్. సమన్వయాధికారి శివకృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఎన్సిసి. ఆఫీసర్ నరేష్ మాట్లాడుతూ దేశరక్షణకు విద్యార్థులు ముందు వరుసలో నిలబడాలన్నారు. ఐక్యుఏసి సమన్వయకర్త నాగరాజు మాట్లాడుతూ కళాశాలకు మంజూరైన అన్ని వసతులను విద్యార్థులు ఉపయోగించుకున్నప్పుడే వారు నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుకురాగలరన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొడుకుల నుండి

## తమకు రక్షణ కల్పించాలని వృద్ధ దంపతుల వేడుకోలు



మిర్యాలగూడ జూలై 14:-( వార్త మిర్రర్) తన పెద్ద కుమారుడు శ్రీనివాస్ రెడ్డి, కోడలు మణియమ్మ, వాళ్ల కొడుకు సందీప్ రెడ్డిలు కుట్రపూరితంగా దుర్భశలాడుతున్నారని, మానసికంగా వేధిస్తున్నారని, దాడి చేశారని చర్యలు తీసుకోవాలని స్థానిక డిఎస్పి రాజశేఖరరాజుకు ఆదివారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన దగినేపల్లి అనసూర్యమ్మ, బుచ్చిరెడ్డిలు ఫిర్యాదు చేశారు. కుమారులు ఇద్దరికి ఒక్కొకరి 3ఎకరాల10 గుంటల భూమి చొప్పున పంచి ఇచ్చిఇద్దరికి రిజిస్టేషన్ చేశామన్నారు. మిగిలిన 3 ఎకరాల 11 గుంటల భూమిని తమ ఆరోగ్యం, పోషణ నిమితం ఉంచుకున్నామన్నారు. నా ఇద్దరు కుమారులు నన్ను నానా బాధలు పెట్టడం చూసుకోకపోవడంతో నా చిన్న కుమారుడి కొడుకు దిలిప్ రెడ్డి వద్ద మేం ఉంటున్నామన్నారు. మనవడు దిలిప్ రెడ్డి చూసుకోవడంతో మాకు నమ్మకం కుదిరి మా భాగానికి ఉన్న భూమిని మనవడికి రిడిస్ట్రేషన్ చేయడంతో నచ్చని నా కుమారుడు శ్రీనివాస్ రెడ్డి, కోడలు మణిమలు మనసులో పెట్టుకొని కుమారుడయిన సందీప్ రెడ్డితో కలసి గతంలో వృద్దులమైన మాపై విచక్షణరహితంగా దాడి చేశారన్నారు. సోషల్ మీడియా, వీడియో వైరల్ కావడంలో అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేసిన విషయాన్ని మరచి పోకుండా తరచూ మాపై కుట్ర పూరితంగా, మానసికంగా వేదింపులకు గురి చేస్తు ఆదివారం ఉదయం 7:30గంటలకు నా మనవడికి రిజిస్ట్రేషన్ చేసిన భూమిలో దున్నూకుంటు ఉంటే పెద్ద కొడుకు, కోడలు అడ్డం వచ్చి దుర్భశలాడుతూ దాడికి దిగారనీ, చేయి చేసుకోబోయారని వృద్ధ తల్లి దండ్రులు పేర్కొన్నారు. వారి నుండి తమకు రక్షణ కల్పించాలని, న్యాయం చేయాలని వారు కోరారు. దీని ప్రతులను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, డీజిపి, జిల్లా ఎస్పీకి సమర్పించినట్టు తెలిపారు.

# అవంతిపురం గిరిజన బాలికల

## ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించాలి



మిర్యాలగూడ, జూలై 14 :-( వార్త మిర్రర్)భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ గారికి మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ సభ్యుడు ఖమ్మంపాటీ శంకర్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో అవంతిపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గట్టు ఉండడం వల్ల విషపూరితమైన పాములు తేళ్లు సంచరిస్తూ విద్యార్థినిలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు రెండు రోజుల క్రితం విషపూరితమైన పాము పాఠశాలలో చొరబడి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు గట్టు ఉండటం వల్ల గిరిజన విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం లేక మానసిక శారీరిక దృఢత్వాన్ని కోల్పోగలుగుతున్నారన్నారు అదేవిధంగా గిరిజన బాలికల పాఠశాలలో పురుష ఉపాధ్యాయుడు ఉండడం వల్ల విద్యార్థినిలు ఇబ్బందికి గురవుతున్నారు కావున జిల్లా కలెక్టర్ గారు గిరిజన విద్యార్థుల పట్ల శ్రద్ధతో ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించి మహిళా విద్యాసంస్థలో పురుష ఉపాధ్యాయుని కాకుండా మహిళా ఉపాధ్యాయురాలను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల నియోజకవర్గంలో పేదలకు ఇండ్లు ఇవ్వాలి

### కంటే గంగారాం రాయికల్ బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 14

జగిత్యాల నియోజకవర్గం లో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు నిర్మాణం చేయుటకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు ఆందోళనలో ఉన్నారు. మంజూరు అయిన ఇంద్రమ్మ ఇల్లు గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లాగా ఆగిపోతాయని భయపడుతున్నారు. జగిత్యాల జిల్లాలో నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతోనే వర్గాలుగా విడిపోయిన అధికారిక కాంగ్రెస్ పార్టీ తరచుగా వీధికెక్కడంతో ప్రజలకు రావలసిన పథకాలు ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జాప్యం జరుగుతున్నది. ఇకనైనా సంబంధించినా అధికారులు పాలకులు స్పందించి తక్షణమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను అని రాయికల్ మండల బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు కంటే గంగారాం ఒక ప్రకటనలో కోరారు.

## రెండు యేండ్లలో మునుగోడు సస్య శ్యామలం

### - డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్



సంస్థాన్ నారాయణపురం,జులై14:( వార్త మిర్రర్)

చర్లగూడెం రిజర్వాయర్ నుండినారాయణపురం, చౌటుప్పల, మండల ప్రాంతం లో రైతంగానికి సాగు నీళ్లు అందించేందుకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డీ గారు ఇంజనీర్ బృందం,శాఖలా అధికారులచే నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నారని రాచకొండ జల సాధన కమిటీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్ అన్నారు.శివన్నగూడెం నారాయణపురం,చౌటుప్పల,లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నారాయణపురం మండలం వావిల్లపల్లి పరిధిలో ని గోసుగుండు అటవీ ప్రాంతంలో ఒకటిన్నర టీఎంసీ ల కేపాసిటీ సామర్థ్యం గల రిజర్వాయర్ ను నిర్మించి అక్కడి నుండి చౌటుప్పల్ మండల పరిధిలో ని దేవాలమ్మా నాగారం సమీపంలో 4 టీఎంసీ కాపాసిటి సామర్థ్యం గల మరో రిజర్వాయర్ ను నిర్మించి దాదాపు 65,000వేల ఎకరాలకు పైగా సాగు నీళ్లు అందించవచ్చుని,ఈ రిజర్వాయర్ ల కింద ఉన్నా లింక్ చెరువులను నింపి వందల ఎకరాలలో భూగర్భ జలాలు అభిరిద్దులోకి వస్తాయని అన్నారు.గత రెండు రోజుల క్రితం ఇంద్రాసేన రెడ్డి నేతృత్వంలో రిటైర్ ఇంజనీర్ల బృందం గోసుగుండు ప్రాంతం లో పర్యటించి 1200 కోట్ల రూపాయలు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదక పంపడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,లు కూడా శాఖ పరమైన అనుమతులు ఇవ్వడం జరిగిందంనారు.కొద్దీ రోజులోనే డి పి ఆర్,కోసం అధికారుల బృందం సర్వే పనులు మొదలు పెట్టె అవకాశం ఉందన్నారు.వచ్చే 2 యేండ్ల కాలంలో ఈ ప్రాంతాల్లో బీడు భూములను సాగులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎదుల రిజర్వాయర్ నుండి చర్లగూడెం రిజర్వాయకు కృష్ణా నీళ్లు మల్లించడానికి 1800 కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కృషితో ప్రభుత్వ పరంగా అనుమతులు వచ్చాయని,పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు.మునుగోడు నియోజక ప్రాంతం కరువు సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి రైతుల పక్షాన ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు.



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దాడిపై బీసీ కమిషన్ కు ఫిర్యాదు

### బీసీ ఉద్యగ సంఘాల నేత శ్రీనివాస్

మిర్యాలగూడ , జులై 14:-( వార్త మిర్రర్)బీసీలను ఏకం చేసి వారికి రాజ్యాంగ పర పదవులు దక్కాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్న పన్నుల నుంచి సంక్షేమం రిజర్వేషన్ల పేరిట బీసీలు వాటాలను పొందే విధంగా చైతన్య పరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై జాగృతి సంస్థ వ్యవస్థాపకులు కల్వకుంట్ల కవిత అనుచరులు దాడి చేయటాన్ని బీసీ సమాజం సహించబోధని బీసీ ఉద్యోగ సంఘాల నేత, ఎమ్మెల్సీ మల్లన్న వ్యక్తిసహాయకులు బొమ్మనబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం జాగృతి నేతలు క్యూ న్యూస్ ఆఫీస్ కు చేరుకొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సిబ్బందిపై దాడి చేసి గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాష్ లకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబాటుకు నెట్టి వేయబడిన బీసీ ఇతర సామాజిక వర్గాలకు రాజకీయాల్లో ప్రాధాన్యత దక్కాలని మల్లన్న చేస్తున్న పోరాటం ప్రజలు గుర్తించి ఎక్కడికి వెళ్లిన అతనికి ఘన స్వాగతం పలుకుతూ తమ నాయకుడు వచ్చాడని భరోసాగా ఉంటున్న వేళ జాగృతి నేతలు బీసీ సమాజాన్ని భయపెట్టించేమీ విధంగా కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు క్యూ న్యూస్ ఆఫీసులో విధ్వంసం చేశారని మండిపడ్డారు. బీసీ సమాజంపై అటాక్ చేస్తే ఉద్యమం ఆగక పోగా మరింత ఉధృతంగా మారుతుందన్నారు. రానున్న రోజుల్లో బీసీలు తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం చేపట్టడం ఖాయమని ఇలాంటి దాడలకు ప్రయత్నిస్తే పరిణామాల తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట కడారి వెంకట్ యాదవ్ ఉన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 4 ... మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 14వ డివిజన్ వెంకటాపూర్ గ్రామ నివాసి మోర యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి అర్జీ చేసుకున్నారు. దానికి అనుగుణంగా మంజూరైన రూ.54,000 విలువైన చెక్కును సోమవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, సిల్వేరి సాంబశివ, టేకుల భాస్కర్ రెడ్డి, మోర విజయ్ కుమార్, శీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నందనవనం కాలనీకి సుమారు మూడు కిలోమీటర్ల డ్రైనేజ్ లైన్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం

### కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 4 ... డ్రైనేజ్ సమస్యను తీర్చేందుకు హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం ,అగ్రికల్చర్ కాలనీ, విశ్వేశ్వరయ్య కాలనీలలో డ్రైనేజ్ లైన్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందనవనం లో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన అస్తవ్యస్తంగా ఉండడం గత కొంతకాలంగా మురుగు రోడ్డుపై పారడం అప్పటి అవసరాలకు అనుగుణంగా డ్రైనేజ్ లైన్లు వేశారని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా నిర్మించిన జేఎన్ ఆర్ ఎం గృహాలకు మరియు ఇతర కాలనీలకు సుమారు మూడు కిలోమీటర్ల మేర 300 డయతో డ్రైనేజ్ లైన్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు .అగ్రికల్చర్ కాలనీ, హస్తినాపురం సౌత్ కాలనీ, విశ్వేశ్వరయ్య కాలనీలో సుమారు రెండు కిలోమీటర్ల మేర పైప్లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి వెంటనే అట్టి డ్రైనేజ్ లైన్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు హస్తినాపురం డివిజన్ పరిధిలోని సమస్యలన్నిటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. రోడ్లు డ్రైనేజీలు త్రాగునీటి లైన్లు తో పాటు విద్యుత్ స్తంభాలు వీధిలైట్లను వేయించనున్నట్లు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హామీలకే పరిమితమైంది తప్ప ఏ పనులకు నిధులు మంజూరు కాలేదని . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి నేటి వరకు డివిజన్ కోట్లాది రూపాయలు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు . ప్రధానంగా వర్షాలు వచ్చిన సమయంలో డివిజన్ లో అనేక కాలనీలు వర్దనీటితో అనేక ఇబ్బందులకు గురయ్యే వారని ఆ పరిస్థితి లేకుండా కోట్లాది రూపాయలు మంజూరు చేయించి ముమ్మరంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆ పనులు పూర్తయితే వర్షాలు వచ్చినా కాలనీలో నివసించే వారంతా నిర్భయంగా ఉండే విధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ తో పాటు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు

## ట్రంక్ లైన్ పనులపై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 4 ...మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులపై లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రస్తుతం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30 చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి, అని అధికారులను ఆదేశించారు.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులతో ఆరు చోట్ల ట్రంక్ లైన్ పనులు సాగుతున్నాయని, వీటి కోసం రూ. 5611 కోట్లు నిధులు ఖర్చవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీ ప్రాంతాల్లో ట్రంక్ లైన్ పనుల పురోగతిపై సమీక్షించి, అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్ఎన్డిపి నాలా డీఈ అనురాధ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వేణుగోపాల్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వెంకన్న, వర్క్ ఇన్స్పెక్టర్లు, మరియు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా మహాసభలకు ముస్తాబైన దేవరకొండ

దేవరకొండ జూలై 14 వార్త మిర్రర్ : సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభ రేపు మంగళవారం దేవరకొండలో జరుగుతున్నాయి. దేవరకొండ పట్టణ మొత్తం జెండాలు తోరణాలు ఫ్లెక్సీలతో ఏరుపు మయంగా మారింది. చాలా సంవత్సరాల తర్వాత దేవరకొండలో జిల్లా మహాసభ జరుగుతున్న సందర్భంగా దేవరకొండ లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటున్నారని జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు ఈ మహాసభలలో రూపొందిస్తామని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి ,ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని అన్నారు. ఎన్నో పోరాటాల చరిత్ర గల దేవరకొండ కిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు నల్లగొండ జిల్లా ప్రజల దీర్ఘకాలిక సమస్య అయిన సాగు తాగు నీటి సమస్య పరిష్కారం కోసం ఎస్ఎల్బీసీ సొరంగం ,డిండి లిఫ్ట్ ఎత్తిపోతలు త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పలుమార్లు ఎమ్మెల్యే గెలిచిన దేవరకొండ నియోజకవర్గం లో మరోసారి ఎర్రజెండా ఎగరవేయడం కోసం కోసం ఈ మహాసభలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,పల్లా రంగారెడ్డి పట్టణ కార్య దర్శి వలమల ఆంజనేయులు కే యాదయ్య,కే బారేములు, ముడీ రాజు, ఏ మల్లయ్య. శివకుమార్ వినోద్ మహేష్, వెంకట్ రెడ్డి, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్

### ఫుడ్ పాయిజన్ ఘటనపై విచారణ జరిపించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్



దేవరకొండ జూలై 14 వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గం లో ముదిగొండ లో ఉన్న గిరిజన ఆశ్రమ బాలిక పాఠశాల లో సుమారు 15 మంది గిరిజన బాలికల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటన పైన విచారణ జరిపించాలని జి తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పేద మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వ భరించాలని డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన్ విచారణ పైన సమగ్ర విచారణ జరిపించి ఘటన సంబంధించిన బాధ్యయులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన ఘటనకు ప్రధానమైన కారణం వసతి గృహాల అధికారులు స్థానికంగా వుండకపోవడమే ప్రధాన కారణం అని అన్నారు. ప్రభుత్వం పేద మధ్యతరగతి చదువుకునే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వసతిగృహ అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలని పదేపదే జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత శాఖల డిటిడివోలు చెబుతున్న ఏమాత్రం చెవిన పెట్టకుండా మేము ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్టు వ్యవహరిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ హెచ్ డబ్ల్యూఓ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉండని హెచ్ డబ్ల్యూఓ లపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బలమైన సమరశీల విద్యార్థి ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిమటా శివ, చరణ్, అనీల్, మునేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ: సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 4 ... మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మరియు కందుకూరు మండలాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.ఆమె మాట్లాడుతూ, 2024 ఏప్రిల్ నుండి ఆగస్టు 2024 వరకు మహేశ్వరం మండలానికి చెందిన 982 సంఘాలకు కోటి రూపాయల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా కందుకూరు మండలానికి చెందిన 1,152 సంఘాలకు రూ. 1.09 కోట్లు వడ్డీ లేని రుణాలుగా అందించామని తెలిపారు.అలాగే, 2025 ఏప్రిల్ నుండి జూలై వరకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బ్యాంకు రుణాల కింద 285 సంఘాలకు రూ. 16 కోట్లు రుణాలు మంజూరు కావడంతో, ఈ చర్యలు మహిళల ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కే. సత్యనారాయణ, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## సాయి నగర్ తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న యేలిమేటి అమరేందర్‌రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 4 ... ఆషాఢ మాస బోనాల సందర్భంగా బడంగ్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాపూర్‌లోని నీ సాయి నగర్‌లో సోమవారం భక్తిశ్రద్ధలతో తొట్టెల ఊరేగింపు మరియు ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవం జరిగింది భాను,సన్నీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ ఉత్సవంలో టీపీసీసీ కార్యదర్శి మరియు కంటెస్టెడ్ ఎమ్మెల్యే యేలిమేటి అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అభివాదం పలికిన ఆయన, ఉత్సవాన్ని నిర్వహించిన యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో బాను ప్రసాద్, సన్నీ, రాజు, రాజేష్ ఠాకూర్, వినయ్, రాహుల్ తదితరులు పాల్గొని ఉత్సవాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు. డప్పుల ధ్వని, జానపద కళారూపాలతో ఊరేగింపు ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు పెద్దఎత్తున పాల్గొని ఈ ఉత్సవాన్ని విజయవంతం చేశారు.



## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, జిల్లా అధ్యక్షుడు రవీందర్ కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి సమక్షంలో మాజీ కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస్ గౌడ్ గులాబీ గృహంలోకి

మిర్యాలగూడ , జులై 14:-( వార్త మిర్రర్)

మిర్యాలగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు పెద్ది శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన ఇమడలేక పెద్ది శ్రీనివాస్ గౌడ్ స్వగృహం బిఆర్ఎస్ లొ ప్రవేశించారు. మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోగల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు, బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీందర్ కుమార్ నాయక్, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు పెద్ది శ్రీనివాస్ గౌడ్ కు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయాసింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏ.నాగార్జునచారి, బిఆర్ఎస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం, మాజీ కౌన్సిలర్ మజీద్, పూనాటి లక్ష్మీనారాయణ, హాథిరాం నాయక్, వినోద్ నాయక్, డి.రవినాయక్ పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై దాడిని తీవ్రంగా ఖండించిన లాలపేట మున్నూరు కాపు కుల సభ్యులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 14 ....శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని లాలపేట మున్నూరుకాపు సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి పార్వతి పరమేశ్వర్,ఉపాధ్యక్షులు ఘర్ష మోహన్, మాడ ప్రమోద్ కుమార్ లు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు వారు లాలాపేట్ లో సోమవారం మాట్లాడుతూ తెలంగాణ జాగృతి కార్యకర్తలు క్యూ న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడికి దిగి ధ్వంసం చేసి,మల్లన్నను దుర్భాషలాడడం హేయమైన చర్య అని సంఘిభావ%శీ% వ్యక్తం చేశారు.పేద, బడుగు, బలహీన, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల న్యాయమైన హక్కుల పరిరక్షణకు అనునిత్యం పాటుపడుతున్న మున్నూరు కాపు ముద్దుబిడ్డ మల్లన్నపై,ఆయనకు చెందిన మీడియా సంస్థపై దాడికి దిగడం తీవ్ర అభ్యంతరకరం, ఆక్షేపణీయమన్నారు.ప్రజలను జాగృతం చేయడం,చైతన్యపర్చడం ఏ మాత్రం ఇష్టం లేని వారే ఈ దాడికి పాల్పడ్డారని,ప్రజాస్వామ్యంలో ఇలాంటివి జరగడం మంచిది కాదని స్పష్టం చేశారు.మల్లన్నపై జరిగిన దాడిని ప్రజా, పౌరహక్కుల సంఘాలు,,ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడికి ఒడిగట్టిన వారిని వెంటనే ,చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేత ఐతరాజు వెంకటేష్ కు ఫోన్లో పరామర్శించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఐతరాజు వెంకటేష్ కి గత వారం రోజుల క్రిందట ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. ఇట్టి విషయాన్నీ మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి తెలియజేయగా వెంకటేష్ కు ఫోన్ చేసి మాట్లాడారు అధైర్య పడొద్దు అండగా ఉంటారని తెలిపారు. చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, చిన్న కొండూరు బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చీమ కండ్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలకృష్ణ, చిన్న కొండూరు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరపున వెంకటేష్ కు 32 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు దోర్నాల సత్తిబాబు, బండ్ల భాగ్యమ్మ నరసింహ, బోయిని నరసింహ, బండ్ల శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెక్క రాములు, గరిశే జంగయ్య, సమరసింహారెడ్డి,తీగుళ్ల రామచంద్రం, చెక్క కిష్టయ్య చంద్రయ్య,గరిశే వెంకటేష్,దోర్నాల నరేష్, బక్క స్వామి, నానంచర్ల శీను, మహంకాళి,చెక్క శివ,చింతల అశోక్ తదితరులు పాల్గొన్నారు



## సినీనటి బి. సరోజా దేవి మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 14.... బి. సరోజా దేవి మరణం దక్షిణ భారత సినీ రంగానికి తీరని లోటు. తెలుగు సినీ ఇండస్ట్రీతో పాటు దక్షిణాది చిత్రసీమలో అద్భుతమైన అభినయంతో, అసాధారణ నటనతో లక్షలాది మంది ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న లెజెండరీ నటి బి. సరోజా దేవి గారి మృతివార్త బాధాకరంగా ఉంది. ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను.ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్, శివాజీ గణేశన్ వంటి మహానటులతో నటించి, నాలుగు దశాబ్దాల పాటు సినీరంగంలో "అభినయ సరస్వతి"గా ఖ్యాతి పొందారు. దాదాపు 200కి పైగా సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేశారు.భారతీయ సినిమా రంగంలో ఆమె చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ (1969), పద్మభూషణ్ (1992) అవార్డులతో సత్కరించడం ప్రతి భారతీయుడికి గర్వకారణం. ఆమె నటించిన కిట్టూరు రాణి చెన్నమ్మ, భూకైలాస్ , శ్రీకృష్ణార్జున యుద్ధం, దానవీర శూర కర్ణ వంటి చిత్రాలు ప్రేక్షకుల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. ఈ విషాద సమయంలో ఆమె కుటుంబానికి, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. సరోజాదేవి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

# నిర్మల్- జగిత్యాల రోడ్డు విస్తరణ, రెండో దశ నిర్మాణానికి ఆమోదం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 14 : ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిర్మల్-జగిత్యాల జాతీయ రహదారి నిర్మాణానికి మోక్షం లభించింది. జాతీయ రహదారి-61 నిర్మాణ ఏర్పాటుకు 2018లో ప్రాథమిక సర్వే చేపట్టగా.. 2020లో తొలి విడత పనులు నిర్మల్-ఖానాపూర్ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించారు. ఖానాపూర్ మండలం సుర్జాపూర్ వరకు పనులు పూర్తి కావొస్తున్నాయి. రెండో విడతలో భాగంగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఒబులాపూర్ నుంచి జగిత్యాల గ్రామీణ మండలం చల్గ్ వరకు పనులకు మోక్షం లభించింది. జాతీయ రహదారులు, రవాణా మంత్రిత్వశాఖ (ఎంవోఆర్టీహెచ్) ఆమోదముద్ర వేసింది. నిర్మల్-జగిత్యాల జాతీయ రహదారి నిర్మాణంతో ఇరు జిల్లాల మధ్య మార్గం మరింత సుగమం కావడంతోపాటు మహారాష్ట్రతోపాటే పలు రాష్ట్రాలకు ప్రయాణం సులువు కానుంది. జిల్లాలో 39 కి.మీ మేర..మహారాష్ట్రలోని కల్యాణ్ నుంచి ప్రారంభమయ్యే 61 నంబరు జాతీయ రహదారి.. భైంసా మీదుగా నిర్మల్ వరకు నిర్మాణం జరిగింది. నిర్మల్, జగిత్యాల జిల్లాలో మొత్తం 74 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి ప్రతిపాదించారు. గతంలో ప్రాథమిక సర్వే పూర్తి చేశారు. తొలి విడతలో నిధులు మంజూరుకాగా.. నిర్మల్ నుంచి ఖానాపూర్ మండలం బాదన్కుర్తి వరకు 35 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చివరిదశలో ఉంది. రెండో విడత జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం ఒబూలాపూర్ నుంచి చల్గల్ వరకు 39 కి.మీ మేర పనులు చేపట్టాల్సి ఉంది. తొలి



విడతలో నిర్మల్-ఖానాపూర్ పూర్తికాగా.. రెండో విడతలో ఒబులాపూర్-చల్ గల్ నిర్మాణానికి జిల్లా జాతీయ రహదారుల అధికారులు అలైన్మెంట్ ప్రక్రియ పూర్తిచేసి ప్రతిపాదనలు పంపించారు. అనుమతులు రాగానే డీపీఆర్ పూర్తిచేసి భూసేకరణ చేపట్టనున్నారు.

# బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావుకు ఘన స్వాగతం పలికిన భాజపా నాయకులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 14భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ రూరల్ ఆధ్వర్యంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు సందర్భంగా తొలి పర్యటన లో భాగంగా నల్లగొండ జిల్లా కు వెళ్ళుచున్న సందర్భంగా చౌటుప్పల పట్టణంలో అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ మరియు రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ రాష్ట్ర అధ్యక్షులకు వీర తిలకం దిద్ది ఘన స్వాగతం పలకడం జరిగింది.బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు గజమాలతో శాలువాతో సత్కరించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన నేనున్నా అనే విధంగా హామీ ఇచ్చి... తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. భాజపా ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణ యుగం తెస్తుంది అని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అమలు కానీ



హామీలు ఇచ్చి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. కావున తదుపరి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్,మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సివెల్ల మహేందర్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, దోనూరి వీరారెడ్డి,పాశం భాస్కర్,దూడల భిక్షం గౌడ్, రమణ గోని శంకర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు,శాగ చంద్రశేఖర్ రెడ్డి, రామనగోని దీపిక, ముత్యాల భూపాల్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్,రిక్కల సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్,కాయితీ రమేష్, మునగాల తిరుపతిరెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్,పబ్బు వంశీ,ఉబ్బు బిక్షపతి,కాసుల వెంకటేశం కడవేరు పాండు,కడారి ఐలయ్య,సంస్థాన్ నారాయణపురం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మునుగోడు అధ్యక్షులు పెంబల్లా జానయ్య యాదవ్ గట్టుప్పల్ అధ్యక్షులు రావుల ఎల్లప్ప యాస అశోక్ రెడ్డి బుడ్డ సురేష్, గోశిక నీరజ,ఉప్కాగుల నాగరాజు, ఊడుగు విజయలక్ష్మి, పర్నేగాయత్రి,పోలోజు గాయత్రి,నూనె మాధవి,రేవల్లి స్వప్న, బర్మ నాగమణి,తోకల సాయి, పబ్బతి శేఖర్,వంగాల రమాకాంత్,జి వేణు,సీనియర్ నాయకులు మున్సిపల్,రూరల్ వివిధ పదాధికారులు బూత్ అధ్యక్ష కార్యదర్శులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ధర్నా వాల్ పోస్టర్ విడుదల

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 14చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి పైలాన్ పార్క్ లో బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వడం ఏ విధంగానూ చట్టబద్ధత కల్పించినట్లు కాదు. బీసీలను మోసం చేయడానికి ఇది మరో రూపం మాత్రమే. పార్లమెంటు ద్వారా రాజ్యాంగ సవరణ చేయించి బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడమొక్కటే పరిష్కారం.ఆ ప్రయత్నం చేయకుండా ఏమి చేసినప్పటికీ బీసీ లను మోసగించడం తప్ప మరేం కాదు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ డ్రామాలు పక్కనపెట్టి తమిళనాడు తరహాలో తక్షణమే అన్ని రాజకీయ పార్టీలతో కూడిన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కలిసి రాజకీయంగా ఒత్తిడి చేస్తేనే సాధ్యమవుతుంది. అన్నారు ఈ నెల 15 తేదీన మంగళవారం రోజున హైదరాబాదులో ఇంద్ర పార్క్ దగ్గర మహాధర్నా బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను బిసి అన్ని రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు తాజా మాజీ బీసీ ప్రజాప్రతిని వార్డు సభ్యులు సింగల్



విండో డైరెక్ట్ సర్పంచులు ఎంపీటీసీలో జడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు జిల్లా పరిషత్ చైర్మన్లు ఎమ్మెల్యేలు ఎంపీలు విజయవంతం చేయాలి అన్నారు.అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నాగయ్య, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,చిన్నం బాలరాజు కురుమ, సిద్ధగొని శ్రీనివాస్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గంగదేవి రమేష్ బాబు ముదిరాజ్,చెవగొని మహేష్ గౌడ్, పాల్గొన్నారు..





## శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం లో పూర్ణాహుతి కార్యక్రమం..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 14

చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామం లో శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం లో బోనాల ఉత్సవం సందర్భంగా చివరి రోజు పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. తనంతరం కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు మరియు చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుర్ర స్వామి,అత్తాపురం అంజిరెడ్డి,చిట్టంపల్లి జంగయ్య,కంచర్ల ప్రవీణ్ రెడ్డి,సోమ రాఘవేందర్ రెడ్డి,ఎలవర్తి రవీందర్,గుండ్ల అశోక్ ,ఎల్లంకి రమేష్ చారి,శ్రీమతి సంగం యాదమ్మ మల్లేష్,ఫకీరు గణేష్ రెడ్డి,చేపూరి మహేష్,ఈడుదుల లింగస్వామి,పబ్బు కిరణ్ గౌడ్,శివప్రసాద్ శర్మ, అర్చకులు, సిబ్బంది గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

## పేరుకే క్రీడా ప్రాంగణాలు... పట్టించుకోని అధికారులు

**క్రీడా సామాగ్రి సరఫరా చేయడంతో పాటు ప్రాంగణాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : పల్లెల్లో క్రీడాకారులను తీర్చిదిద్దడానికి గత ప్రభుత్వ ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలు యాదాద్రి జిల్లాలో బోర్డులకే పరిమితమయ్యాయి. ఈ ప్రజా పాలనలో ఇప్పటివరకు ఒక్క క్రీడా ప్రాంగణం కూడా యాదాద్రి భువనగిరి జిల్లాలో అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు, పల్లె ప్రగతిలో భాగంగా ఈ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు కొన్ని గ్రామాల్లో స్థలం కొరతతో ఊరు బయట ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో మరికొన్ని చోట్ల ఇరిగేషన్ శాఖ భూముల్లో బోర్డులు పెట్టి ఇదే క్రీడా ప్రాంగణం అంటూ అధికారులు చేతులు దులుపుకున్నారు. ప్రాంగణాల్లో కోకో. కబడ్డీ వాలీబాల్ ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేశారు. అయితే ఇవి ఇప్పుడు కానరాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఇనుప బార్లు మాత్రమే మిగిలాయని గత జనవరిలో నిర్వహించిన సీఎం కప్ నిర్వహణలో కూడా గ్రామీణ క్రీడా ప్రాంగణాలను పట్టించుకోలేదని భవిష్యత్తులో పట్టించుకుంటారని నమ్మకం కూడా లేదని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

## మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల హాస్టల్ లో విద్యార్థి ఆత్మహత్య

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 14 : చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల హాస్టల్లో 5 తరగతి చదువుతున్న అమ్మాయి గద్వాల్ జిల్లా, విఠలపురం గ్రామానికి చెందిన సంధ్య అనే అమ్మాయి స్కూల్ నాలుగు అంతస్తుల భవనం నుండి దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. సిపిఎం పార్టీ తెలంగాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య మాట్లాడుతూ ఈ దుస్థితి చాలా బాధాకరం అక్కడ ఉన్నటువంటి సిబ్బంది నిర్లక్ష్యమా మరి తెలియదు, దీన్ని తక్షణమే ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ జరిపించాలి. అట్లాగే ఇట్లాంటి పున:వృత్తం కాకుండా చూడాలి, చనిపోయినా విద్యార్థికి న్యాయం జరిగేటట్లు చూడాలని డిమాండ్ చేస్తున్నాం ,హాస్టల్లో కనీస వసతులు లేకుండా చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల అందులో ఉన్న విద్యార్థులు ఆడుకునే సమయంలో పాములు కూడా దాడి చేసే అవకాశం ఉన్నది. వెంటనే గోడను నిర్మించాలని అదేవిధంగా ఒక ఎమర్జెన్సీ ఒక వాహనాన్ని కూడా అందుబాటులో ఉంచాలని సుమారుగా 800 పైగా విద్యార్థులు చదువుకుంటున్నటువంటి హాస్టల్లో ఒక ఎమర్జెన్సీ వాహనం లేకపోవడం దురదుస్తాను, తక్షణమే ప్రభుత్వం స్పందించి హాస్టల్ కు సంబంధించిన కాంపౌండ్ వాల్ అట్లాగే ఒక ఎమర్జెన్సీ వాహనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ,లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంటుందని ఈ సంధర్భంగా డిమాండ్ చేస్తున్నాం...